శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎన్.ఎఫ్.టి.ఇ. నాల్గవ వార్షిక మహాసభ **09.10.2011** న, కామ్రేడ్ రామకోటయ్య భవన్ (సి.పి.ఐ. ఆఫీసు) నెల్లూరు నందు కా॥ ఎస్.ఎం.పీరా అధ్యక్షతన జరిగినది. సమావేశాలకు ముందుగా, కా॥ కె. ఆంజనేయులు మాజీ సర్కిల్ అధ్యక్షులు – ఇ – త్రి, ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో **10** మంది బ్రాంచి కార్యదర్శులతో పాటుగా **150** మంది ప్రతినిధులు హాజరైనారు. “కష్టమర్ డిలైట్ ఇయర్” అంశంపై జరిగిన సెమినార్ నందు సర్కిల్ కార్యదర్శి కె. అంజయ్య, జిల్లా జనరల్ మేనేజరు, శ్రీ జి. గోపి సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి కా॥ దశరథ రామయ్య, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి మరియు అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. సమావేశం ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకొంది. కా॥ పి. జిలానీఖాన్, టి.యం. అధ్యక్షులు గాను, కా॥ టి. సురేంద్రబాబు, టి.యం. జిల్లా కార్యదర్శిగాను మరియు కా॥ జి. సుధాకర్ రెడ్డి టి.యం. కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు. మాజీ జిల్లా అధ్యక్షులు కా॥ షేక్‌చాంద్ సాహెబ్, వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.